RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

చిత్తూరు/తిరుపతి

సంపుటి : 2 సంచిక : 224 ఆదివారం 16, ఆగస్టు 2025

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



పెద్దశేష వాహనంపై శ్రీకృష్ణుడు

## భక్తుల భాగస్వామ్యంతో గోవులను..

# రక్షించుకుందాం!

టీటీడీ ఈవో జె.శ్యామల రావు



**తిరుపతి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే**

మన వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతా స్వరూపాలైన గోవులను భక్తుల భాగస్వామ్యంతో రక్షించుకోవడం ద్వారా భారతీయ హైందవ సంస్కృతిని కాపాడుకుందామని టిటిడి ఈవో జె.శ్యామల రావు ఉద్ఘాటించారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర గోసంరక్షణశాలలో శనివారం గోకులాష్టమి సందర్భంగా గో పూజ మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ భారతీయ హైందవ సంప్రదాయంలో గోవులకు

- మిగతా 2లో..

## ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి

# సహకరిస్తా

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** ఆఫీసర్స్ సోషియల్ మరియు కల్చరల్ క్లబ్ గోల్డన్ జూబ్లి ఉత్సవాలు వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్ కార్యవర్గం తీసుకొచ్చిన సావనీర్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఈఓ శ్యామల రావులు ఆవిష్కరించారు. క్లబ్ వ్యవస్థాపకలైన ఎస్వీ యూనివర్సిటీ మాజీ వీసి రాళ్ళపల్లి రామ్మూర్తి, మాజీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మల్లిఖార్జున

- మిగతా 10లో..

# కృత్రిమ గర్భధారణతో సంతాన సాఫల్యం

## చిన్న చిన్న నియమాలతో నిండైన జీవితం సొంతం

పబ్లిక్‌టుడే ప్రతినిధి ముఖాముఖిలో ప్రముఖ గైనకాలజిస్ట్, ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, భూమి మెటర్నిటీ మరియు ఫెర్టిలిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ టి.మోహన



**తిరుపతి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:**

వివాహజీవితంలో సంతానం లేక ఎంతో ఆవేదనతో బ్రతుకు భారంగా గడుపుతున్న ఎంతోమంది ఇన్ఫినిటీ దంపతుల జీవితాల్లో తుమ్మలగుంట రోడ్డు లోని భూమి మెటర్నటీ మరియు ఫెర్టిలిటీ ఆసుపత్రి అధినేత, ప్రముఖ ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్టు, గైనకాలజిస్ట్ టి మోహన వెలుగులు నింపుతున్నారు. పబ్లిక్ టుడే ప్రతినిధి ముఖాముఖిలో కృత్రిమ గర్భధారణ, ఫలితాలపై ఆమె పలు ఆసక్తికర విషయాలు తెలియజేశారు.

**? డాక్టర్ టి. మోహన గారు కృత్రిమ గర్భధారణ విధానాలు ఏమిటి?అవి ఎలాంటి ఫలితాలను ఇస్తున్నాయి.**

జ. వివాహమైన ఏడాది దంపతుల సంభోగ జీవితంలో సంతానం లేని పక్షంలో ఏర్పడే ఇన్

- మిగతా 2లో..



# భక్తుల భాగస్వామ్యంతో గోవులను రక్షించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)



విశేషమైన స్థానం ఉందన్నారు. శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో మొత్తం 2,789 గోవులు ఉన్నాయని, అందులో 1827 ఆవులు, 962 ఎద్దులు, 7 ఏనుగులు , 5 గుర్రాలు-5 ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు తిరుమల, తిరుపతి, తిరుచానూరు గోశాలల్లో, అలిపిరి వద్ద గల సప్త గో ప్రదక్షిణ మందిరంలో "గోపూజ" నిర్వహించడం జరుగుతోందన్నారు.ప్రతిరోజు తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో పూజా కైంకర్యాల నిమిత్తం దేశవాళీ గోవుల పాలు, పెరుగు, వెన్న, నెయ్యిని గోశాల నుండి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు దైవ కార్యక్రమాలకే కాకుండా టీటీడీ పరిధిలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లలో వేచి ఉండే భక్తులకు, చంటి బిడ్డలకు, వృద్ధులకు, అన్నప్రసాద వితరణ కేంద్రాలు, క్యాంటీన్లు, విద్యా సంస్థలు, ఆసుపత్రులకు ప్రత్యేకంగా పాలను సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారు. "ఉత్తమమైన దేశవాళీ గోజాతి పరిరక్షణలో భాగంగా, ఇప్పటివరకు 539 దేశవాళీ గోవులను దాతల సహకారంతో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ శాలకు తీసుకుని రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం మరో 500 ల దేశవాళీ గిర్, కాంక్రేజ్, థార్పార్కర్, రెడ్ సింధీ తదితర ఆవులను దాతల సహకారంతో ఎస్వీ గోశాలకు తీసుకురానున్నట్లు చెప్పారు.ముందుగా టిటిడి ఈవో గజరాజులకు పండ్లు అందించిన అనంతరం వేణుగోపాల స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడినుంచి గో మందిరానికి చేరుకుని, గోవు, దూడకు శాస్త్రబద్ధంగా పూజలు నిర్వహించి పూల దండలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. దాణా, మేత తినిపించారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి 8.30 గంటల వరకు హిందూ ధర్మప్రచార పరిషత్ కళాకారులు హరికథా పారాయణం చేయనున్నారు. గోశాల సంచాలకులు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సివిఅండ్ఎస్వో మురళీకృష్ణ, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ సి.దివాకర్ రెడ్డి ఇతర అధికార ప్రముఖులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కృత్రిమ గర్భధారణతో సంతాన సాఫల్యం

(మొదటిపేజీ తరువాయి)

ఫెర్టిలిటీ విధానాన్ని గుర్తించి కృత్రిమ గర్భధారణ ద్వారా సంతానాన్ని అందించే వివిధ రకాల పద్ధతులు ఉన్నాయి. వైద్యశాస్త్రం ప్రకారం ఖచ్చితమైన పలు నియమ నిబంధనలు పాటించడం ద్వారా, పరిశోధనాత్మక ప్రక్రియల ద్వారా కృత్రిమ గర్భధారణ విధానాలు దాదాపుగా 90 శాతం ఫలప్రదం అవుతాయి.

**?. ఒవ్యూలేషన్ ఇండక్షన్ (ఓ ఐ) విధానం అంటే ఏమిటి? ఇందులో ప్రయోజనాలు, లోపాలు తెలపండి?**

జ. ఇన్ ఫెర్టిలిటీ స్త్రీలలో గర్భాశయాలకు అవసరమైన అండ పరిపక్వతను కృత్రిమ పద్ధతిలో అభివృద్ధి చేసే విధానాన్ని ఒవ్యూలేషన్ ఇండక్షన్ అంటారు. ఇందుకోసం షో మి పిన్, సిట్ రేట్,లెట్ రోజోల్, వంటి మందులు వినియోగిస్తారు. ఈ విధానం సర్జరీ అవసరం లేకుండా తక్కువ ఖర్చుతోనే ఫలితాలను సాధించవచ్చు. సులభమైన గర్భధారణ చక్రాలకు ఈ విధానం ఉపయుక్తం అవుతుంది. నీటి బుడగలను నివారించి గర్భధారణకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. తక్కువ ఖర్చుతోపాటు నిర్వహణ విధానం కూడా తక్కువగానే ఉంటుంది. ఈ విధానం కేవలం స్త్రీలకు మాత్రమే ఉపయోగపడుతుంది పురుషులకు ఉపయుక్తం కాదు. విధానములో బహుళ గర్భధారణ సాధ్యం కాదు. స్త్రీలు వైద్యుల సూచనలను, సలహాలను పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

**? ఇంట్రాయుట రైన్ (ఐ యు ఐ) ఇన్సిమినేషన్ విధానం అంటే ఏమిటి ఈ విధానం ద్వారా ప్రయోజనాలు ఇబ్బందులను వివరించండి?.**

జ. పురుషుని వీర్యాన్ని ప్రత్యేక విధానాల్లో శుద్ధి చేసి అవసరమైన, బలమైన వీర్యకణాలను గర్భాశయంలో ప్రవేశపెట్టడం ద్వారా సంతానాన్ని కలిగించే విధానాన్ని ఇంట్రాయుటరైన్ ఇన్సిమినేషన్ అంటారు. ఈ విధానం తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కలిగించే అంశంగా భావించవచ్చు. పురుషునికి గర్భధారణకు అవసరమైన వీర్య కణాలు బలహీనంగా ఉన్న పక్షంలో




ఒవ్యూలేషన్ ఇండక్షన్ తో కలిపి విజయ అవకాశాలను మెరుగుపరిచే విధంగా ఈ పద్ధతిని పాటిస్తారు. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎక్కువ ప్రయోజనం కలిగించే విధానంగాచెప్పవచ్చు. స్త్రీ, లలో ఫలోపియన్ నాళాలు ( ట్యూబ్స్ ) బ్లాక్ అయినవారికి ఈ విధానం పనికిరాదు.

**? ఇన్ విట్ రో ఫెర్టిలైజేషన్( ఐవిఎఫ్) విధానం అంటే ఏమిటి, ఇందులో ప్రయోజనాలు, ఇబ్బందులు తెలపండి?**

జ. పురుషుని అండాలను సేకరించి ప్రయోగశాలలో ఫెర్టిలైజ్ చేసి ఎంబోరియోను గర్భాశయంలోకి మార్చడం ద్వారా కృత్తిమ గర్భధారణ ప్రక్రియను అభివృద్ధి చేసే విధానాన్ని ఇన్ విట్ రో ఫెర్టిలైజేషన్ అంటారు. ఈ విధానంలో 80 శాతం కు పైగా విజయ అవకాశాలు ఉంటాయి. క్రోమోజోముల లోపాలను సరిచేసి బలమైన ఆరోగ్యకరమైన బేబీని ఉత్తమంగా ఉత్పత్తి చేసే మెరుగైన పద్ధతిగా దీన్ని అభివర్ణించవచ్చు. భవిష్యత్తులో మరిన్ని అండాలను నిల్వ చేసుకునే ప్రయోజనం ఈ విధానంలో ఉంటుంది. ఇది ఖరీదైన వైద్యం గా చెప్పవచ్చు, అవసరాన్ని బట్టి ఆపరేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

దంపతుల కోరిక మేరకు ఒక్కరు అనుకుంటే ఒకరు, ఇద్దరు అనుకుంటే ఇద్దరికీ ఒకే కాన్పులో పిల్లలు పుట్టే అవకాశం ఇందులో ఉంది. స్త్రీ పురుషుల గర్భధారణ విషయాలలో అనేక మార్పులు చేర్పులు చేయవలసి ఉంటుంది.

**?స్త్రీ పురుషుల్లో కృత్రిమ గర్భధారణ ఎంపిక ఎలా చేస్తారు? ఆర్థిక పరిస్థితిని బట్టి సంతాన సాఫల్యం జరిగే అవకాశం ఉంటుందా?**

జ. ఇన్ఫిటిలిటీ సమస్య ఉన్న స్త్రీ పురుషులు ఇద్దరి లోపాలను, ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకుని వారికి ఇష్టమైన విధానములో కృత్రిమ గర్భధారణ ద్వారా సంతాన సాఫల్యం పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయి.వారి అవసరాలను బట్టి, వారి ఆర్థిక పరిస్థితి, మానసిక ఆరోగ్య పరిస్థితులను బట్టి కృత్రిమ గడప దాన విధానాలను పాటించవలసి ఉంటుంది. స్త్రీ పురుషుల ఆరోగ్య,వాతావరణ పరిస్థితులపై వ్యక్తిగతంగా సంపూర్ణ సమాచారాన్ని సేకరించిన తర్వాతే కృత్తిమ గర్భధారణ విధానాన్ని అవలంబించవలసి ఉంటుంది. వైద్యులు సలహాలను సూచనలు తూచా తప్పకుండా పాటించడం ద్వారా కృత్రిమ గర్భదానంలో మెరుగైన ఫలితాలను సాధించవచ్చు. సంతాన సౌకర్యంతో సంతోషకర జీవితాన్ని అనుభవించవచ్చు. ఇతర వివరాలకు టీ మోహన. 90477 10988, డాక్టర్ అనిల్ బాబు 9966648870 నెంబర్ ల ను సంప్రదించగలరు.

# వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







**శ్రీకాళహస్తి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** శ్రీకాళహస్తి పట్టణంలోని కృష్ణ మందిరాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. కృష్ణ మందిరాలను అందంగా అలంకరించి శ్రీకృష్ణ విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. చెంచులక్ష్మి కాలనీలో వెలసి ఉన్న కృష్ణ మందిరంలో శ్రీకృష్ణ భగవాన్ విగ్రహానికి అభిషేకాలు చేసి విశిష్ట పూజలు నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవాన్ ఉత్సవమూర్తికి విశేషాలంకరణ చేసి గ్రామ ఉత్సవం చేపట్టారు,మంగళ వాయిద్యాలు భక్తుల గోవింద నామ స్మరణలు భజన మండలి నృత్యాలతో శ్రీకృష్ణుని ఉత్సవ మూర్తిని పట్టణంలో వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చెంచురత్నం యాదవ్, రెడ్డి వారి గురువారెడ్డి, కామేష్ యాదవ్, మునిరాజా యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**శ్రీరంగరాజపురం, ఆగస్టు 16, పబ్లిక్ టుడే :** శ్రీకృష్ణాష్టమి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు గ్రామాల్లో శ్రీకృష్ణ నామాలు గ్రామాల సంయుక్తంగా గ్రామంలోని శ్రీకృష్ణ భజన మందిరాల్లో భజన మందిరాలను సర్వాంగ సుందరంగా అలంకరించి అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆరిమాకులపల్లి శ్రీకృష్ణ భజన మందిరంలో శ్రీకృష్ణ శ్రీ కళ్యాణోత్సవం నిర్వహించారు కోలాటాలు చెక్కల భజనలు ఆకట్టుకున్నాయి . మండలంలోని పలు గ్రామాలలో శ్రీకృష్ణ చిత్రపటాన్ని ఊరేగింపు చేశారు. దుర్గరాజపురం తులసి రెడ్డి నారాయణి క్షేత్రంలో ఇస్కాన్ ప్రభుపాదులచే ఉదయం నాలుగు గంటలకే నారాయణ క్షేత్రంలోని శ్రీకృష్ణ విగ్రహానికి అభిషేకం చేసి, సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేసి భజనలు చేసి మహా హారతి సమర్పించారు. అనంతరం లోక కళ్యాణం కోసం హెూమం చేసి పూర్ణాహుతి ఇచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

**రామచంద్రాపురం, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** ఉదయం ప్రాతః కాలంలో శ్రీ రాధా రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారినీ సుప్రభాతంతో మేల్కొలిపి ఆలయ అర్చకులు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పాలు, పెరుగు, నెయ్యి, పంచా మృతం అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణతో స్వామి అమ్మవార్లను అలంకరించారు. ఆలయం లోని గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు ఆలయాన్ని మామిడి తోరణాలు పూలతో విశేష అలంకరణ చేశారు. అర్చకులు గ్రామ మహిళచే గోపూజ చేయించారు. ఆలయంలో ఉభయ దాతలు మేళ తాళాలతో ఊరేగింపుగా వచ్చి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేకంగా తులాభారం ఏర్పాటు చేశారు. కొందరు వారి పిల్లలను తులాభారం వేసి కానుకలను హుండీలో సమర్పించారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు గోవింద నామస్మరణలతో భక్తిశ్రద్ధలతో ముక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు బాలకృష్ణులుగా, గోపికలుగా, అలరించారు.

**సదుం, పబ్లిక్ టుడే:** మండలంలో కృష్ణాష్టమిని శనివారం వేడుకగా నిర్వహించారు. పలు ఆలయాలను భక్తులు దర్శించారు. కొత్తపల్లె శ్రీవారి పాదక్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులను శ్రీకృష్ణుని వేషంలో అలంకరించి మురిసిపోయారు.

**రేణిగుంట, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** మండలంలోని పలు దేవాలయాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. గాజులమండ్యలోని శ్రీకృష్ణ భజన మందిరము ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు ఇందు కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఊంజల సేవ చేసి పూజలు చేశారు. చిన్నారులు రాధాకృష్ణ వేషధారణతో ఆకట్టుకున్నారు.

**రొంపిచెర్ల, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** రొంపిచెర్ల మండలంలోని శ్రీకృష్ణాష్టమి పండుగను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు శ్రీకృష్ణుడు, గోపికమ్మ ల వేషధారణ లు వేసారు. రొంపిచెర్లలో శ్రీకృష్ణుడు, గోపికమ్మ వేషంలో చిన్నారులు అలరించింది. రొంపిచెర్ల మండలంలోని రొంపిచెర్ల గ్రామపంచాయతీ, సాయిబాబా గుడి వీధిలో దేవులపల్లి అశోక్ కుమార్ రెడ్డి కుమారుడు కార్తికేయ రెడ్డి శ్రీకృష్ణుడి వేషంలో అలరించగా, కృష్ణమూర్తి కాలనీకి చెందిన పులి అఖిల్ బాబు, ఉష ల కుమార్తె తీషికృతి కి కృష్ణాష్టమి సందర్భంగా గోపికమ్మ వేషధారణ వేశారు.





**అరిగిలవారిపల్లెలోని ఘనంగా కృష్ణాష్టమి**

**చంద్రగిరి పబ్లిక్ టుడే, ఆగస్టు 16 :** తిరుపతి జిల్లా, చంద్రగిరి శాసనసభ నియోజక వర్గంలోని పనపాకం పంచాయతీ, అలిగిరివారిపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్, తిరుపతి పార్లమెంటు నిమోజకవర్గ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ పాల్గొన్నారు. అరిగిలవారిపల్లెలోని యాదవులు డప్పు వాయిద్యాలతో ఘణంగా స్వాగతం పలికారు. వేడుకలలోతెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ యాదవ్ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి. నరసింహ యాదవ్, సతీమణి ఉమ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ దంపతులు స్థానిక ప్రజలతో కలసి సంప్రదాయ గోమాత పూజల్లో పాల్గొని, అనంతరం అన్నప్రసాదం వితరణలో భాగమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 27 సంవత్సరాలు ఈగ్రామంతో నాకు అనుబంధం ఉన్నారు. ఒకటి రెండు సార్లు తప్ప ప్రతి సంవత్సరం జరిగే శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నానని అన్నారు. ఈ గ్రామంలో బంధువులు ఉన్నారు. ఈగ్రామానికి వస్తే సొంత ఊరికి వచ్చిన ఆనందం పొందుతాన్నారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా అరిగిలవారిపల్లెలోని శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం సంతోషం అన్నారు. అన్నిచోట్ల ఒక్క రోజుతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ముగిస్తే ఈగ్రామంతో తొమ్మిది, పదకొండు రోజులు నిర్వహిస్తారన్నారు. అనంతరం గ్రామ పెద్దలు,నరసింహ యాదవ్ దంపతులను ఘనంగా, సత్కరించారు.

## శ్రీకృష్ణుడు..
## ఉత్తమ వ్యక్తిత్వ వికాస నిపుణుడు




**శ్రీకాళహస్తి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** మంచి చెడుల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించేలా అర్జునుడికి జీవిత సత్యాలను తెలియజేసిన గొప్ప వ్యక్తిత్వ వికాస గ్రంథమైన భగవద్గీతను బోధించిన జగద్గురువు శ్రీకృష్ణుడు ఉత్తమ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు కొనియాడారు. కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ వైద్యశాల పక్కన ఉన్న శ్రీకృష్ణ మందిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి దివ్యాశీస్సులు అందించమని ప్రార్థించారు. ధర్మ సంస్థాపనార్థం భువి మీద అవతరించి,దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ గావించిన అవతార పురుషుడైన శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతతో రాజనీతి, స్నేహధర్మం, స్వజన రక్షణ, శాంతి, బోధించి జగద్గురువుగా వినుతికెక్కాడని ప్రస్తుతించారు. సమస్త జీవుల పట్ల, ప్రకృతి పట్ల శ్రీకృష్ణుడు చూపించిన ఆదరణ మనిషి కర్తవ్యాన్ని బోధిస్తుందని, గోవుల కాపరిగా వాటిని సంరక్షించిన తీరు మరింత ప్రత్యేకంగా చెప్పుకోవాలని, నేటికీ శ్రీకృష్ణుడి ప్రతిమలో చాలా చోట్ల గోవు మనకు కనిపించడం జీవులతో శ్రీకృష్ణుడికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, కార్యదర్శి డా.జి.ద శరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం .ఉమేష్ రావు, శ్రీకాళహస్తి మండలం మాజీ అధ్యక్షుడు కామేష్ యాదవ్,శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నారాయణ యాదవ్, రామకృష్ణ యాదవ్,దొరైరాజ్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, రాఘవులు యాదవ్, సుధాకర్, బత్తెయ్య,సుబ్బు, సోమశేఖర్,మురగయ్య, నరసింహరాజు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలు



**పలమనేరు, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** పలమనేర్ లో ఆడికృత్తిక మరియు కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలమనేరు మున్సిపల్ పరిధిలోని టీఎస్ అగ్రహారంలో వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని పలమనేరు శాసనసభ్యుల అమరనాథ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. టీడీపీ నేతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్. బి. సి. కుట్టీ, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, శ్రీధర్, ఖాజా, నాగరాజు,అమరనాథ రెడ్డి, మదన్, రూపేష్, జగదీష్, హరీష్, సుధాకర్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు ఫల సరుకుల పంపిణీ



**గూడూరు, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై. జే.పి, గూడూరు టౌన్ వెస్ట్ క్లబ్స్ సేవాకార్యక్రమాల్లో భాగంగా శనివారం భాగంగా ఇమ్మీడియేట్ పాస్ట్ జోన్ చైర్మన్ వై గురునాథం మనవడు వాసు పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు ఫల సరుకులను పంపిణీ చేశారు. లయన్స్ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటు సభ్యులు తో కో– ఆర్డినేషన్ చేస్తునందుకు టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఎం శ్రీనివాస్ యాదవ్, ఉచిత కుట్టు శిక్షణ లో మహిళల మన్నలను పొందిన ట్రైనర్ లయన్ లేడీ కావేరి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంజె ఎఫ్.లయన్. ఆ ర్ వి రావు, వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బి. సుధాకర్ ,వెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఎం. జయ చంద్ర రెడ్డి ,ట్రెజరర్ పీ గోపినాథ్ రెడ్డి, క్లబ్ సభ్యులు పాస్ట్ జోన్ చైర్మన్ ఏం జె ఎఫ్ లయన్ పి మురళి నాయుడు,పర్మినెంట్ ప్రాజెక్ట్ చైర్మన్ లయన్ వి చంద్ర శేఖర్ రెడ్డి,పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఎస్ ఎల్ ఎం. స్వామి, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ డి రవీంద్ర రెడ్డి ,లయన్ బాబు రావు,లయన్ బి. హరి కృష్ణ ,లయన్ భాస్కర్ రెడ్డి , లయన్ ఇంతియాజ్, లయన్ లేడీ వి.హైమావతి పాల్గొన్నారు.

## కార్మిక నాయకుడికి ఘన సత్కారం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ వర్కర్స్ హమాలి యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఏపీ సీడ్స్ నందు కార్మికులు ఘనంగా నిర్వహించారు,ఈశ్వర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి శాలువాలు,పూలమాలలువేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతు నా జన్మదినాన్ని అందరి మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని కార్మికులకు ఎటువంటి సమస్యలు ఎదురైన ముందుండి పరిష్కారం దిశగా పోరాడుతానని తెలిపారు, హమాలి వర్కర్స్ యూనియన్ సభ్యులం దరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయా మార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు.

# వైఎస్సార్సీపీ గ్రామ కమిటీలు కీలకంగా పనిచేయాలి





**రొంపిచెర్ల, ఆగస్టు16, పబ్లిక్ టుడే:** వైఎస్సార్సీపీ లో గ్రామ కమిటీలు కీలకంగా పని చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన శనివారం జాండ్లవారి పల్లి, చెంచమరెడ్డి గారి పల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ కమిటీలు పూర్తి చేసి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిం చడం పై ప్రజలకు తెలియజేయా లన్నారు. బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించారని విమర్శించారు. ప్రజలు మోసం చేసిన కుటుంబ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా తయారు చేయాలన్నారు. రాబోవు రోజులలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలకు పెద్ద పీఠ వేస్తామని తెలిపారు. దీనిని కార్యకర్తలు దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, వైఎస్ఆర్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, హరినాథ రెడ్డి, రామనారాయణరెడ్డి, రాజేంద్ర, రామ నారాయణ రెడ్డి, కుమార్ రెడ్డి, కిరణ్, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎంపిక




**గూడూరు, ఆగస్టు 16, పబ్లిక్ టుడే :** గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న రోటరీ భవనంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులుగా ఎన్ బాలకృష్ణం రాజు, కార్యదర్శిగా వై రమణారెడ్డి లు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ రామచంద్ర రెడ్డి శాలువాలు,పూలదండలతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. సంస్థ ప్రెసిడెంట్ ఎన్ బాలకృష్ణ రాజు మాట్లాడుతూ...ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునేందుకు మానవతా స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఎక్కడ ఆపద జరిగిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అక్కడకు చేరుకుని వారికి సహాయ సహకారాలను అందించడం సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దశరథ రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, వివి రెడ్డి, అశోక్ చక్రవర్తి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, వాసు గౌడ్, భాష, రోటరీ మరియు లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ తో ఉన్నత లక్షణాలు

## - జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు




**శ్రీ కాళహస్తి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వల్ల విద్యార్థులకు ఉన్నత విలువలు పెంపొందుతాయని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు అన్నారు. స్థానిక బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇటీవల తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపులో ఉత్తీర్ణులైన స్కౌట్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, సేవా నిరతి, దేశభక్తి వంటి ఉత్తమ లక్షణాలు అలవరిచేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. తృతీయ సోపాన్, రాజ్యపురస్కార్ వంటి సర్టిఫికెట్స్ పొందిన వారికి ఉన్నత విద్య ప్రవేశాలకు 0.05 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అనంతర ఏపీజే అబ్దుల్ కలాం స్కౌట్ విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి,తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ లో ఉత్తీర్ణులవడానికి కృషి చేసిన స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దీన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె.రఫీ, మునిరాజ,ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు




**శ్రీకాళహస్తి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆసుపత్రి కమిటీ సభ్యులతో కలిసి ఫిర్యాదులు పెట్టె ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మరింత అభివృద్ధి పరిచి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలతో పాటు మెరుగైన వసతులు కల్పించే విధంగా ఆసుపత్రి నందు ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేశామని అన్నారు,రోగులకు ఆస్పత్రి సిబ్బంది వల్ల కానీ , వైద్య సౌకర్యాలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన,ఎటువంటి సమస్యలు ఉన్న ఈ ఫిర్యాదు పెట్టెలో పత్రం రాసి వేయాలని కోరారు,ఈ ఫిర్యాదులను హాస్పిటల్ కమిటీ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వాటిని ప్రతి వారం పరిశీలించి, సమస్యలు పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడతామని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యంతో పాటు మెరుగైన సేవలు కూడా లభిస్తాయని అన్నారు ,ఈ సదవకాశాన్ని ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు , ఆస్పత్రి నందు మెరుగైన వైద్య పరికరాలు ఉన్నాయని, ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి మెరుగైన సేవలు పొందవలసిందిగా ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి కమిటీ సభ్యులు, వినయ్,గరికపాటి రమేష్,, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలదండాయుధపాణి స్వామి సేవలో డాలర్స్ దివాకర్‌రెడ్డి

**తిరుపతి రూరల్, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** ఆడికృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని తనపల్లి పద్మగిరి కొండపై వెలసిన శ్రీ బాల దండాయుధపాణి స్వామి వారిని తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి పసుపు, కుంకుమ, పళ్ళు పట్టు వస్త్రాలతో స్వామికి సారె ను తీసుకోని కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న తుడా ఛైర్మెన్ కి ముందుగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లను చేశారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించాగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మీడియతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు వెల్లడించారు. ఆడికృత్తిక పర్వదినాన స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తనపల్లి, కుంట్రపాకం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





# కనుల పండువగా కల్యాణోత్సవం





**సదుం, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** స్థానిక వల్లీదేవసేన సమేత సుబ్రమణ్య, స్వామి ఆలయంలో ఆడకృత్తిక ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి, నెమలి ఈకలు, గథం హారం, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేకాలంకారంలో ఉన్న స్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పలువురు తలనీలాలు సమర్పించి, కావిళ్లు చెల్లించారు. భక్తులకు ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఎన్సీసీ విద్యార్థులు రద్దీ క్రమబద్ధీకరించారు. ఆలయ ఆవరణలో ఉత్సవ మూర్తులకు వేదపండితుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రదీప్ రెడ్డి దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. కృష్ణా రెడ్డి, వెంకటరమణా రెడ్డి, మల్ రెడ్డి, కమ్మి రెడ్డి, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీధర్, మురళీ, రాజన్న పాల్గొన్నారు.

## అధ్యక్షుడిగా ఎన్నారై పురుషోత్తం యాదవ్



**పాలసముద్రం-పబ్లిక్ టుడే:** వనదుర్గాపురం గ్రామపంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షుడిగా ఎన్నారై పురుషోత్తం యాదవ్ నియ మించినట్టు పాలసముద్రం మండ లం జనసేన అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలియజేశారు జనసేన పార్టీ సిద్ధాంతాలను గౌరవించి పార్టీ గెలుపుకి కీలకంగా పని చేసిన ఎన్నారై పురుషోత్తం యాదవుని గ్రామ అధ్యక్షుడుగా నియమిం చాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పొన్న యుగంధర్ ఆదేశాల మేరకు పురుషోత్తమును నియమించినట్టు ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న జనసైనికులు అందరితో కలిసి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకి మరింత కృషి చేస్తానని తెలియజేశారు పార్టీ అధిష్టానం నా మీద నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను నా శక్తి మేరకు నిర్వహిస్తానని తెలియజేశారు

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రం




**రొంపిచెర్ల, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ షేక్ ఫయాజ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి పరేడ్ గ్రౌండ్ లో ఉత్తమ ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చాముకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రొంపిచెర్ల మండలం, బొమ్మయ్య గారి పల్లె గ్రామపంచాయతీ, రొంపిచెర్ల క్రాస్ కు చెందిన షేక్ ఫయాజ్ అన్నమయ్య జిల్లా, రాయచోటి లో పోలీసు కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారం లభించిందన్నారు. షేక్ ఫయాజ్ మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రం అందుకోవడం మరింత బాధ్యతను పెంచిందన్నారు.

## నిత్యాన్నదానానికి లక్ష విరాళం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నిత్యాన్న దానానికి శనివారం కుమారదేవం గ్రామానికి చెందిన కాసాని శ్రీహరి గౌడ్ దంపతులు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 1,00,116 రూపాయలు ఆలయ అధికారులకు విరాళంగా అందించారు,వారికి దేవస్థానం తరపున అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు, దర్శనానంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మునికృష్ణయ్యకి సేవా అవార్డు



**శ్రీరంగరాజపురం, పబ్లిక్ టుడే :** గత 2 దశాబ్దాలుగా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆరోగ్యం, విద్య ,స్కిల్ డెవలప్మెంట్, అగ్రో ఫారెస్ట్ లాంటి పలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించు పలు పథకాలను నిరుపేదలకు అందదానికి తన వంతు సేవలు అందించిన ఎస్ఆర్ పురం మంగుంట గ్రామానికి చెందిన ఎస్.కె మునికృష్ణయ్య ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సేవా కలెక్టర్ ఇన్చార్జి మంత్రి ఎస్పీ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మీదుగా అందించారు. ఈ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థి దశ నుంచే సేవ వైపు దృష్టి మళ్లిందని సేవ చేయడం తనకు సంతోషకరమైన పని అని మునికృష్ణ ఈ సందర్భంగా అన్నారు. తన జీవితకాలం సేవా పదంతోనే జీవిస్తానని తెలిపారు.

## స్త్రీ శక్తి పథకంపై మహిళలు హర్షం



**వడమాలపేట, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు వనమాల పేటలో తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు అందించాలని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకంపై వనమాల పేట మండలం మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి దనంజయ నాయుడు, వడమాల పేట మండల అధ్యక్షులు దాము యాదవ్, సదాశివకోన చైర్మన్ శ్రీధర్ రాజు, తెదేపా నాయకులు హేమావతి, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన గంజాయి.. ఇద్దరి అరెస్టు

**తొట్టంబేడు, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** గంజాయి తరలించేందుకు ప్యాకింగ్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తొట్టంబేడు సీఐ తిమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు,తొట్టంబేడు పోలీసులకు అందిన సమాచారం మేరకు మండలంలోని కొత్త కండ్రిగ గ్రామ సమీపములో గల తెలుగు గంగ కాలవపైన ఇద్దరు వ్యక్తులు దాదాపు 20 కేజీల గంజాయిని ప్యాకింగ్ చేస్తుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు, అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన సలీం, అల్లాబక్షును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తొట్టంబేడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇస్కాన్ మందిరంలో పాల్గొన్న డాలర్స్ దివాకర్ రెడ్డి





**తిరుపతి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే**

తిరుపతి ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతు న్నాయి. తుడా చైర్మన్,టీటీడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఇస్కాన్ కు విచ్చేసి కమల మందిరంలోని అష్ట సకుల సమేత శ్రీ కృష్ణ ల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రభువులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి ఘనంగా స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లను చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. హరే కృష్ణ నామం సర్వపాపహరణం అన్నారు. ప్రతి ఏడాది ఇస్కాన్ లో అత్యంత వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగు తున్నాయని తెలియజేశారు. నేడు కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకోవడం తమ అదృష్టమన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలియజేశారు.

# భక్తులతో కిటకిటలాడిన తిరుపతి ఇస్కాన్ ఆలయం

### ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చిన రాధా గోవిందులు

**తిరుపతి , ఆగస్టు 16 , పబ్లిక్ టుడే :** కృష్ణాష్టమి పురస్కరించుకొని తిరుపతి నగరంలో ఇస్కాన్ ఆలయాలు భక్తులతో కిటకటలాడాయి. తిరుపతి అన్నారావు సర్కిల్ నుంచి ఇస్కాన్ వరకు పోలీసులు భారీ గేట్లు ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇస్కాన్ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. సింగపూర్, మలేషియా, స్విజర్లాండ్, శ్రీలంక దేశాల నుంచి లిల్లీ, మల్లి, బంతి, చామంతి, వివిధ రకాల ఫల, పుష్పాలతో అందంగా ముస్తాబు చేశారు. పాలరాతి రాధా గోవిందుల లను వివిధ రకాల పుష్పాలతో, పండ్లతో, పట్టు పితాంబరాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు స్వామివారి దర్శనం తో పాటు వివిధ రకాల



ప్రసాదాలను అందజేశారు. తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు డాక్టర్ పసుపులేటర్ ప్రసాద్, దంపూరు భాస్కర్ యాదవ్ తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ట్రస్ట్ రేవతి రమణ దాస్, హరే కృష్ణ ప్రభు తదితరులు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### తిరుత్తణి శ్రీసుబ్రహ్మణ్యస్వామికి

# టీటీడీ తరపున శ్రీవారి సారె

**తిరుమల, పబ్లిక్ టుడే:** ఆడికృతిక పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుత్తణి సుబ్రహ్మణ్య స్వామివారికి టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు శనివారం శ్రీవారి సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో తిరుత్తణి ఆలయ చైర్మన్ శ్రీధర్, తమిళనాడు దేవాదయశాఖ జాయింట్ కమిషనర్ రమణి టీటీడీ చైర్మన్కు స్వాగతం పలికారు. తదుపరి మంగళ వాయిద్యాల నడుమ చైర్మన్ బీ.ఆర్. నాయుడు టీటీడీ తరపున పట్టు వస్త్రాలను తిరుత్తణి దివ్య క్షేత్రంలో "తనీకేసన్" గా పూజలందుకునే సుబ్రహ్మణ్యస్వామివారికి సమర్పించారు. వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారి దర్శన అనంతరం ఆలయ అర్చకులు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.



నాయుడుకు ఆశీర్వచనం అందించి, పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ టీటీడీ తరపున సుబ్రహ్మణ్య స్వామి వారికి శ్రీవారి పట్టు వస్త్రాలను సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. లక్షలాది మంది భక్తులు తిరుత్తణి చేరుకుం టున్నారని, భక్తులందరికీ స్వామివారి అను గ్రహం లభించాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.

# జాబ్ మేళా యువత సద్వినియోగం చేసుకోవాలి

## - గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు ఆగస్టు 16, పబ్లిక్ టుడే :** గూడూరు పట్టణం లోని డి ఆర్ డబ్ల్యు కాలేజ్ నందు ఈ నెల 21 వ తేదీన జరిగే మెగా జాబ్ మేళా ను నియోజకవర్గం లోని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్ ను టిడిపి నాయకులతో కలిసి విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూస్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతోమందికి స్కిల్స్ నేర్పించి ఉపాధి కల్పిస్తున్నారన్నారు. అధికారంలోకి రాగానే నారా లోకేష్ బాబు యువతకు 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తానని మాటిచ్చారు. అందులో భాగంగానే ప్రతి నెల ఆంధ్రప్రదేశ్ నైపుణ్యా భివృద్ధి సంస్థ ద్వారా జాబ్ మేళా నిర్వహించి యువతకు అవకాశం కల్పిస్తున్నారనీ తెలిపారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి నియోజకవర్గంలో 7 సార్లు జాబ్ మేళా నిర్వహించి దాదాపుగా 520 మంది అవకాశాల అందాయన్నారు ఇందులో భాగంగానే ఈ నెల 21వ తేదీన గూడూరు పట్టణం లోని డి ఆర్ డబ్ల్యు కాలేజ్ లో 16 కంపెనీ లతో దాదాపుగా 680 ఖాళీలతో తో జాబ్ మేళానిర్వహి స్తున్నామ న్నారు. ఈ మెగా జాబ్ మేళాలో చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, చెన్నైలోని 16 బహుళ జాతీయ కంపెనీలలో 680 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించ బడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ ది20-08-2025. స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు. మరిన్ని వివరములు కొరకు సంప్రదించండి: 9199850 56929, 918639835953, 9988853335. (కాల్ సెంటర్) లను సంప్రదిం చాలన్నారు. డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ ఈ పీ హనుమం తరావు,, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్ లోక నాదం,ప్లేస్మెంట్ ఆఫీసర్ .గణేష్, తిరుపతి జిల్లా నైపుణ్యా అభివృద్ధి సంస్థ అధికారీ చెన్నయ్య ,స్కిల్ హబ్ కోఆర్డినేటర్, ఏపీ ఎస్ఎస్డిసి, గూడూరు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాంతియుత రాజ్య స్థాపన సీపీఐ లక్ష్యం

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు



**తిరుపతి, పబ్లిక్ టుడే:** శాంతియుత రాజ్య స్థాపన కోసం సీపీఐ నాయకత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. తిరుపతి బైరాగిపట్టెడలోని సీపీఐ కార్యాలయంలో శనివారం 'జనసేవ దళ్' రెండు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ కమ్యూనిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ సౌభాగ్యం కోసం అందరూ కలిసి పాటుపడాలని సూచించారు. సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటైన 'జనసేవ దళ్' విపత్తులు, పార్టీపై వ్యతిరేక శక్తుల నుంచి రక్షణ కవచంలా నిలుస్తుందని, ఈ దిశగా యువతకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు.

ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను కాపాడేందుకు జనసేవ దళ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సీపీఐ 100వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా, ఈ డిసెంబర్ 26 నాటికి పార్టీ శత వార్షికోత్సవం జరుపుకోనుందని, నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ, కార్పొరేట్, మతోన్మాద శక్తుల నుంచి 140 కోట్ల భారతీయులకు విముక్తి కల్పించే బాధ్యత యువ కమ్యూనిస్టులు, అభ్యుదయ శక్తులు, మేధావులపై ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగం, పార్లమెంట్ ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి అవసరమైతే రక్తతర్పణ చేయడానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో 80శాతం ప్రజలు కష్టాల్లో ఉన్నారని, వారి శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని, 100కి ఒక శాతం మాత్రమే ఉన్న కార్పొరేట్లు 40 శాతం సంపదను ఆక్రమించుకుని, మిగిలిన 99 శాతం ప్రజలు 60 శాతం మిగిల్చారని విమర్శించారు. ఈ పరిస్థితులు మారాలంటే సీపీఐ దేశానికి సరైన మార్గదర్శకత్వం అందించాలని, వామపక్ష శక్తులు, లౌకికవాదులు, అంబేద్కరిస్టులు, దేశభక్తులను ఒక తాటిపైకి తీసుకొచ్చే బాధ్యత సీపీఐపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ నేతృత్వంతో బీజేపీ హిందూ మత భావనను రాజకీయాలతో ముడిపెట్టి ఓట్లు సంపాదిస్తోందని, రాజకీయాలు, మతం వేరని, భారతీయ సంస్కృతి బిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉందని ఆయన వివరించారు. ఈ సంస్కృతిని కాపాడుకుంటూ, 140 కోట్ల ప్రజలకు సురక్షిత, శాంతియుత జీవనం కోసం సీపీఐ అంకితమైన పార్టీగా నిలుస్తుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ,సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బంది చలపతి, ఉదయ్ కుమార్, ప్రవీణ్, వినయ్, ఏ ఐ వై ఎఫ్ నాయకులు శశి కుమార్ కత్తి రవి, రామకృష్ణ, మాజీ నాయకులు రామచంద్రయ్య, బాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి నిర్వాహకులు

# తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

## సీఐ మంజునాథ్ రెడ్డి



**రేణిగుంట, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రేణిగుంట రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి అన్నారు. శనివారం నాడు గాజులమండ్యం పోలీస్ పరిధిలోని సురప్పకసం, అల్లి కేశం, చెంగారెడ్డి పట్టెడ, తండ్లం గ్రామాలలో ఎస్సై టివి సుధాకర్ తో సీఐ మంజునాథరెడ్డి వినాయక చవితి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడైనా వినాయక మండపాలు ఏర్పాటు చేసినప్పుడు తప్పనిసరిగా నియమ నిబంధ నలు పాటించాలని అన్నారు. వినాయక మండపం సేవకులు ముందస్తుగా ఆన్లైన్లో మండపం కోసం దరఖాస్తు చేసుకొని అందుకు సంబంధించిన పత్రాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేయాలని అన్నారు. మండపం నిర్వాహకులు తప్పనిసరిగా విద్యుత్తు అధికారుల అనుమతి తీసుకోవాలని, అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. నవరా త్రులలో భాగంగా నిమజ్జన సమయంలో డీజే సౌండ్ పెట్టడానికి నిబంధనలు ప్రకారం ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా మండపాల వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఉత్సవ నిర్వాహన కమిటీలు ముఖ్య సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు విధిగా పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని అదే విధంగా నవరాత్రుల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సీఐ మంజునాథ రెడ్డి అన్నారు. పోలీస్ సిబ్బంది, వినాయక చవితి నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధురారణ్యం పార్కు ప్రారంభం

**చిత్తూరు, ఆగస్టు 16, పబ్లిక్ టుడే :** పచ్చదనాన్ని పెంపొందించడం కోసం మొక్కలు నాటి విధురా అరణ్యం పార్కును చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ లు ప్రారంభించారు శనివారం చిత్తూరు వేరు వేలూరు రోడ్డులోని కాక్టరేట్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విధుల రణ్యం పార్కులు వారు ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్కును ప్రజలకు పిల్లలకు అనుకూలంగా ఆహ్లాదక రంగా తీర్చిదిద్ద నున్నట్లు ఆయన తెలిపారు ఇంకా అనేక సౌకర్యాలు కల్పించాల్సిన ఉందని కలెక్టర్ డి ఎఫ్ ఓ తెలిపారు.నూతనంగా తీర్చిదిద్దిన వెదురు అరణ్యం పార్కును పరిసరాలను ఎంపీ ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ



దొరబాబు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ చుడ చైర్పర్సన్ కటారి హేమలత పాల్గొన్నారు.

## హరోం హర నామస్మరణలతో

# మారుమ్రోగిన ఆనందగిరి

### శ్రీసుబ్రహ్మణ్యస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు







**పాకాల, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలం ఊట్లవారిపల్లి గ్రామ సమీపంలో ఆనంద గిరి పై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి 77వ ఆడికృతిక బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి.. స్వామివారి అగ్రహానికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆడి కృత్తికను పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుండి భక్తులు కావడి భుజాన పెట్టుకుని హరో హర.... నామస్మరణలతో మంగళ వాయిద్యాలు, భక్త భజనలు, పంబల వాయిస్తూ కావడిలని ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మ్రొక్కులు తీర్చుకున్నారు. ఆడికృత్తిక పురస్కరించుకొని పూతలపట్టు, పుంగనూరు, పీలేరు, చంద్రగిరి, జీడీ నెల్లూరు నియోజకవర్గాల నుండి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆనంద్ గిరి భక్తులతో కిటకిటలాడింది. ఆడికృతిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు భక్తులకు స్వామివారి దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక క్యూ లైన్లు, భోజనం, తాగునీరు, ఉచిత వైద్య శిబిరం, కారు పార్కింగ్ లను ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) బ్రహ్మోత్సవాల సందర్భంగా అక్కడే ఉంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు, ఆలయ సిబ్బందిని సమన్వయం చేస్తూ అన్నీ తానే చూసుకుంటున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పేటమిట్టుకు చెందిన గల్లా రాజశేఖర్ నాయుడు లడ్డు ప్రసాదాలను అందజేశారు. చంద్రగిరి డివిస్పి బి ప్రసాద్ పర్యవేక్షణలో పాకాల సీఐ సుదర్శన ప్రసాద్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డిలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు వారిచే హరికథ కాలక్షేపం, రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## వైభవంగా ఆడికృత్తిక వేడుకలు



**పులిచెర్ల, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** పులిచెర్ల మండలంలో ఈ రామిరెడ్డి గారి పల్లెలో, కొత్తపేట పంచాయతీ లలో బోధమతగారి వెలసిన సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో ఆడికృతిక సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకము, ప్రత్యేక అలంకారంలో నక్షత్ర హారతులు ఇచ్చారు. భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. సుబ్రమణ్య స్వామి దర్శిస్తే ఆయన కొలువైన ఆరు క్షేత్రాలను దర్శించినట్లు అన్ని భక్తులు భావిస్తారు. సుబ్రహ్మణ్య స్వామి ఆలయానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హరో హరో అనే నినాదాలతో ఆలయ ఆవరణం మార్మోగింది.

**పిచ్చాటూరు, ఆగస్టు 16, పబ్లిక్ టుడే :** శనివారం ఆడికృత్తిక ఉత్సవాలను పురస్కరించుకొని పరిసర తమిళనాడు నుండి పెద్ద సంఖ్యలో భక్తులు కావళ్ళు తో వచ్చి కుమార సుబ్రహ్మణ్య స్వామి వారి



దర్శనం చేసుకొని మ్రొక్కులు తీర్చుకున్నారు. స్కంద పుష్కరిణిలో అభ్యంగన స్థానాలు చేసి తలనీలాలు సమర్పించి గుండు కొట్టించుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో కొందరు భక్తులు నంది పుష్కరిణిలో మునిగి స్వామి దర్శనం చేసుకున్నారు. ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. వైద్యులు సిబ్బంది ద్వారా భక్తులకు వైద్య సహాయం అందించారు. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెప్పోత్సవం అనంతరం హరికథా కాలక్షేపం తో పాటు మార్కండేయ నాటక ప్రదర్శన భక్తులను బాగా ఆకట్టుకుంది. వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని పురవీధుల్లో ఊరేగించారు దీప దూప నైవేద్యం సమర్పించి భక్తులు ముక్కులు తీర్చుకున్నారు.

# ఆడికృత్తిక మహోత్సవాలకు చెవిరెడ్డి సారె సమర్పణ

■ ఆనందగిరి, పద్మగిరి క్షేత్రాలకు పట్టు వస్త్రాలు ■ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెంట భారీగా వెళ్లిన నేతలు ■ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు



**చంద్రగిరి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** ఆడికృత్తిక మహోత్సవాలను పురస్కరించుకుని పాకాల, తిరుపతి రూరల్ మండలాల్లో శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయాలకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబీకులు సారెను సమర్పించారు. ప్రతి ఏటా ఆడికృత్తిక ఉత్సవాలకు సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలు, పూలు, రకరకాల పండ్లు, పసుపు, కుంకుమలతో సారెను తీసుకువెళ్లి సమర్పించారు. తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు సారెను తీసుకువెళ్లగా వారి వెంట వందలాది మంది పార్టీ నేతలు, కార్యకర్తలు వెళ్లారు. ముందుగా పాకాల మండలం ఊట్లవారిపల్లి వద్దనున్న ఆనందగిరి శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలను అందించారు. ఈ క్రమంలో పాకాల మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకుని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. శనివారం ఉదయం 7గంటలకు ఆలయం వద్దకు చేరుకున్న మోహిత్‌రెడ్డి 8గంటలకు ఆలయంలో పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం స్వామి దర్శనం చేసుకోగా ఆలయ అధికారులు ఆయనకు మర్యాదలు చేసి వేద ఆశీస్సులు అందించారు. అనంతరం స్వామి వారి ప్రతిమను అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు.

**పద్మగిరి కొండపై పూర్ణకుంభ స్వాగతం**

పద్మగిరిపై వెలసిన శ్రీబాలజ్ఞాన దండాయుధపాణి ఆలయంకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పట్టువస్త్రాలను తుడా మాజీ ఛైర్మన్, వైఎస్ఆర్‌సీపీ చంద్రగిరి నియోజక వర్గం ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందజేశారు. ప్రతి ఏటా తన తండ్రి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆడికృత్తిక రోజున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుండటంతో ఈ ఏడాది ఆయన స్థానంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వస్త్రాలు సమర్పణ చేశారు. ఆలయం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనానంతరం వేద పండితుల ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తిరుపతి రూరల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న

# 116 జయంతి మహోత్సవం

**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**





**తిరుపతి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవ్యుడు, "సర్దార్" అనే బిరుదుతో ప్రసిద్ధి చెందిన డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడని, ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పనిచేశారు. స్ఫూర్తిదాయక జీవితం, అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను మరువకుండా తప్పక స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని మీటింగ్ హాలు నందు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రైతు బాంధవ్యుడు, సర్దార్ బిరుదాంకితుడు " విప్లవ నాయకుడు " డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి మహోత్సవం సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి బి.సి, సంఘి క సంక్షేమ శాఖ అధికారులు, సంఘ నాయకులతోకలసి జిల్లా కలెక్టర్ నివాళులు అర్పించారు. డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న గారు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడని, విశాఖపట్నం జిల్లాకు చెందినవారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, గౌతు లచ్చన్న గారు సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. "విప్లవ నాయకుడు" అనే బిరుదుతో ప్రసిద్ధి చెందారన్నారు. ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పనిచేశారని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

అనంతరం సంక్షేమ సంఘాల నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన "విప్లవ నాయకుడిని" గుర్తించి మొదటి సారి రాష్ట్ర వ్యాప్తంగా ఆయన జయంతి ఉత్సవాన్ని నిర్వహిచూకోవడం హర్షించదగ్గ విషయ మన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల చంగయ్య, అసిస్టెంట్ బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోత్స్న,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గురుస్వామి శెట్టి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రమేష్ బాబు, తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ నాగరాజు, సంఘ నాయకులు కిరణ్, వెంకట మణిబాబు, బీసీ సంఘ నాయకులు మనుశేఖర్,మల్లికార్జున, రామారావు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దూర విద్యా కోర్సులకు

# దరఖాస్తుల ఆహ్వానం




**చిత్తూరు, ఆగస్టు 16 పబ్లిక్ టుడే:** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం ద్వారా నిర్వహించే, పీజీ లో వివిధ కోర్సులకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఈ మేరకు ఎస్ వి కళాశాల స్టడీ సెంటర్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవేశాలకు సంబంధించిన రెండేళ్ల కాల వ్యవధిలో పీజీ కోర్సులు అందుబాటులో (ఎం ఏ) (ఎం కామ్), (ఎమ్మెస్సీ) (ఎంబీఏ) (ఎం.ఎల్.ఐ.సి) (ఎమ్మెస్ డబ్ల్యూ) సర్టిఫికెట్ గల కోర్సులను ఎస్వీ యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం ద్వారా అందించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) అందిస్తున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులు, (హెచ్ ఈ సి) (సి ఈ సి) (ఎంపీసీ) (బైపిసి). (ఎం బై పీసీ) గల కోర్సులు ఒకే సంవత్సర కాలవ్యవధిలో పూర్తిచేసుకునే పెసలు బాటు ప్రభుత్వం కల్పించిందని, ఈ సందర్భంగా తెలిపారు, ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఆగస్టు 20 లోగా, అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. ఆలస్య రుసుం తో ఆగస్టు 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఫోన్ నెంబర్ 9177696071, సంప్రదించి దరఖాస్తు పొందవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు డాలర్స్ దివాకర్‌రెడ్డి



**చంద్రగిరి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే :** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామంలో అత్యంత వైభవంగా జరిగాయి.. ఈ వేడుకలకు తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామంలో వెలిసిన శ్రీకృష్ణ స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీకృష్ణ స్వామి వారి ఊరేగింపు కు పూజ నిర్వహించి రథాన్ని లాగారు. అంతకుమునుపు వేడుకలకు హాజరైన డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి గ్రామ పెద్దలు యువకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్, మురళి రెడ్డి,సోముయాదవ్, నందయాదవ్,శీనుయాదవ్, చక్రి యాదవ్,సుబ్రహ్మణ్యం యాదవ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి సహకరిస్తా

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** ఆఫీసర్స్ సోషియల్ మరియు కల్చరల్ క్లబ్ గోల్డన్ జూబ్లి ఉత్సవాలు వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్ కార్యవర్గం తీసుకొచ్చిన సావనీర్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఈఓ శ్యామల రావులు ఆవిష్కరించారు. క్లబ్ వ్యవస్థాపకలైన ఎస్వీ యూనివర్శిటీ మాజీ వీసి రాళ్ళపల్లి రామ్మూర్తి, మాజీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మల్లిఖార్జున శెట్టి లను సత్కరించారు. 1975లో యాభై మందితో క్లబ్ ప్రారంభమై ప్రస్తుతం 750 మంది సభ్యులతో గోల్డన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఉద్యోగులు ప్రస్తుతం ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని అటువంటి వారి కోసం సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఆటలు ఆడేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు క్లబ్ కలిగి ఉండటం గొప్ప విషయం అన్నారు. 2013లో గెస్ట్ హౌస్ ఏర్పాటు చేసుకోవడంతో తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే ఉద్యోగులకు ఎంతో ఉపయోగమని ఆయన చెప్పారు. క్లబ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. క్లబ్ సమీపంలోని కాలనీల్లో హెల్త్ క్యాంప్ లు క్రమంతప్పకుండా నిర్వహిస్తుండటం అభినందనీయమని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన పి4 విధానంలో స్థోమత కలిగిన ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగులకు రిక్రియేషన్ క్లబ్ అవసరాన్ని యాభై ఏళ్ళ కిందట అంచనా వేసి ఆచరణలోకి తీసుకువచ్చిన ఎస్వీ యూనివర్శిటీ మాజీ రాళ్ళపల్లి రామ్మూర్తి అభినందనీయులని టిటిడి ఈఓ శ్యామల రావు అన్నారు. క్లబ్ లో ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్ ఆడే సదుపాయం ఉండటం సంతోషకరమని ఆయన చెప్పారు. తాను వీలున్నపుడల్లా క్లబ్ లో టెన్నిస్ ఆడతుండటం మూలంగానే ఈఓ గా ఉన్న ఒత్తిడిని తట్టుకోగలుగుతున్నట్లు ఆయన తెలిపారు. తాను బదిలీపై వెళ్ళినా క్లబ్ తో ఉన్న బంధాన్ని మరువలేనని ఆయన చెప్పారు. క్లబ్ లో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన ముని సిద్ధా రెడ్డి, కార్యదర్శి నారా ఆది కృష్ణమ నాయుడు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకల్లో శాసనసభ్యులు మురళీమోహన్



**బంగారుపాళ్యం, పబ్లిక్ టుడే, ఆగస్టు 16:** స్వాతంత్ర్య సమర యోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా జరిగింది. శనివారం కలెక్టరేట్ లోని ప్రత్యేక సమావేశ మందిరంలో జరిగిన ఈ జయంతి వేడుకలకు చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు సి ఆర్ రాజన్న తో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని లచ్చన్న జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.స్వాతంత్ర్య సమర యోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు అందరితో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడిన నాయకుడు లచ్చన్న అని అన్నారు. బడుగు బలహీన వర్గాల నాయకుడిగా, కార్మిక నాయకుడిగా, రైతు నాయకుడిగా అనేక పోరాటాలు సాగించారని అలాంటి మహనీయుడి అడుగు జాడల్లో మనందరం నడవాలని ఆయన కోరారు. బుస నాగరాజ్ గౌడ్,పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజనులకు అండగా కూటమి ప్రభుత్వం



**బంగారుపాళ్యం, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** కూటమిప్రభుత్వ పరిపాలనలో అత్యంత పేదరికంలో ఉన్న గిరిజనులకు ఆర్థికంగా చేయూతనిచ్చి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలవాలన్న సంకల్పంతో చిత్తూరు పార్లమెంట్ ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వెంటనే తుంబ గ్రామపంచాయతీ యానాదుల సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేక లేఖ ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో 30 సంవత్సరాలుగా తుంబ గ్రామపంచాయతీ లోని యానాదుల కు అటవీ శాఖ అధికారులకు ఉన్న సమస్యలైనటు వంటి రిజర్వరుడు ఫారెస్ట్ లో ఉన్న సుమారు 45 ఎకరాల విస్తీర్ణం గల తుంబ కొత్త చెరువులో చేపలు పట్టుకుని జీవనం సాగించుకొనుటకు, జిల్లా కలెక్టర్ షెడ్యూల్ తెగలు మరియు సాంప్రదాయ అటవీ నివాసితుల చట్టం 2006 మరియు నిబంధనలు 2007 ను అనుసరించి జారీచేసిన చేపల పల సాయం హక్కు పత్రాలను శనివారం ఎంపీ కార్యాలయంలో దగ్గుమళ్ళ ప్రసాద్ రావు,పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ల చేతుల మీదుగా 50 మంది యానాది కుటుంబాలకు చేపల పల సాయం హక్కు కల్పిస్తూ హక్కు పత్రాలను అందించడం జరిగినది. ఈసందర్భంగా చేపల పల సాయం హక్కుపత్రాలను అందుకున్న తుంబ గ్రామ యానాది సామాజిక వర్గం సంతోషం వ్యక్తం చేస్తూ చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకి, పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్కి,జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ కి, బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ధరణి ప్రసాద్ కి,తుంబ గ్రామ సర్పంచ్ ఉష్షశ్రీ కి,తుంబ కొత్తచెరువు నీటి సంగం చైర్మన్ మురళీమోహన్ కి,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి,తదితరులకు జిల్లా యానాదుల సంఘం నాయకులు మరియు తుంబ గ్రామ ఉపసర్పంచ్ చిరంజీవి, తుంబ గ్రామ యానాదులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



**చిత్తూరు, ఆగస్టు 16, పబ్లిక్ టుడే :** గౌతు లచ్చన్న అందరివాడని ఆయన ఆశయాలను కొనసాగిద్దాం ఆయన స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితం అవుదామని ఎంపీ దగ్గుమల ప్రసాదరావు పిలుపునిచ్చారు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజాసేవలో గౌతు లచ్చన్న ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని ఆయన పేర్కొన్నారు ప్రతి సంవత్సరం కూడా గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామంటే అందుకు ఆయన చేసినటువంటి సేవ ప్రజల కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కలెక్టర్ సుమిత్ కుమార్ చుడా చైర్పర్సన్ కటారి హేమలత గౌడ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**రేణిగుంట, ఆగస్టు 16, పబ్లిక్ టుడే:** రేణిగుంట ఓల్డ్ చెక్ పోస్ట్ సమీపంలోని వైన్ షాప్ వద్ద శనివారం రాత్రి దుర్ఘటన చోటుచేసుకుంది. సుమారు 60 ఏళ్ల వయసుగల గుర్తు తెలియని వ్యక్తి మందు తీసుకొని వస్తుండగా అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ రావడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలిస్తే పోలీస్ స్టేషన్ ను సంప్రదించవలసిందిగా సిఐ జయచంద్ర విజ్ఞప్తి చేశారు.